
# గౌరి

పి.ఎస్. నారాయణ



కృష్ణకు కుడివైపుగా వున్న పది గ్రామాలకు నీటి సదుపాయం లేకపోవటంతో చిన్న కాలవ ఏర్పరిచి, నీటిని మళ్ళించి, పొలాలకు సరఫరా చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. అందుకుగాను యిరవై కిలోమీటర్ల దూరం వరకూ ఒక పంటకాలవను తవ్వాలని నిర్ణయించారు. మధ్యలో వచ్చే పది ఊళ్ళకు, ఊరి మొదట్లోనూ, చివర్లోనూ పొలాల్లోకి బండ్లు పోయేటందుకు వీలుగా వంతెనలు, మట్టిగట్లు నీటి ప్రవాహంలో జారిపోయి పూడిక దిగకుండా అటూ యిటూ గ్రైనైట్ రాళ్ళ తాపడాలు... రెండు సంవత్సరాల కార్యక్రమం అది.

అనుకోకుండా సంపత్‌కుమార్ భార్య అనారోగ్యం పాలవ్వటంతో ఆయన స్థానంలో నన్ను ఆ పనికి జవాబుదారీ అయిన యింజనీరుగా నియమించారు.

నాకు యిష్టంలేని పని అయినా అంగీకరించక తప్పలేదు.

విజయవాడకు పదిహేను కిలోమీటర్ల

దూరంలో కృష్ణ ఒడ్డున వున్న ఓ గ్రామంలో పని మొదలయింది అప్పటికి మూడు నెలల క్రితం. కాలవ తవ్వటం రెండు కిలోమీటర్ల దాకా అయింది.

ఈ పనికిగాను మంత్రిగారు శిలాఫలకం వేసిన చోటే చిన్న ఆఫీసు తయారు చేశారు రేకులతో. అందులోనే రెండు బల్లలు, నాలుగు కుర్చీలు, రెండు బీరువాలు, ఓ టైపురైటరు, ఫోను... ఆఫీసుకు కావాల్సిన అన్ని హంగులూ ఏర్పరిచారు.

నేను ఎప్పుడు వస్తానా అని ఎదురు చూస్తున్న సంపత్‌కుమార్‌కి నా రాక ఆహ్లాదాన్ని కలిగించింది.

''థాంక్ గాడ్! మీరు వస్తారా రారా అని భయపడుతున్నాను. ఈ రాత్రికే మేం హైదరాబాద్ వెళ్ళిపోవాలి!''

''ఏమైంది మీ మిసెస్‌కి?''

''నీరసించి పోతోంది. జ్వరం.. ఆకలి లేదు.. డాక్టర్లు ఏమంటారోనని భయంతో, గాభరాతో వుంది. ముందు హైదరాబాద్ తీసుకువెళ్ళి నిమ్స్‌లో అన్ని పరీక్షలు చేయించాలి. ఇక్కడ విజయవాడలో అవకాశాలు లేవని కాదు.. అక్కడ వాళ్ళ అమ్మా నాన్నా వున్నారు. దానికి తల్లిదండ్రుల దగ్గర వున్నాననే తృప్తి వుంటుంది''

''సో... ఆల్ ది బెస్ట్''

అతడు వెంటనే వెళ్ళిపోయాడు. జూనియర్ ఇంజనీరును, సూపర్ వైజర్‌ను, టైపిస్టును పరిచయం చేసి... ''మిగతా వాళ్ళంతా సైటుమీద వున్నారు. రోజు మొత్తం మీద మీకు ఒకసారి కనబడుతూంటారు. వీళ్ళుముగ్గురే ఎప్పుడూ ఇక్కడ ఆఫీసులో వుండి పనులు కో- ఆర్డినేట్ చేస్తుంటారు'' అంటూ జీపు ఎక్కబోతూ ''ఈ ముగ్గురిమీదా డిపెండ్ అవ్వవచ్చు.. అనుభవం వున్నది.. నమ్మకస్థులు'' చెప్పాడు సలహాగా నాకు.

''థాంక్యూ''

జీపు దుమ్ము రేపుకుంటూ వెళ్ళిపోయింది.

నేను వెనక్కు వచ్చి గాడ్రెజ్ ఫ్రేము కుర్చీలో కూర్చున్నాను. బల్లమీద ఏవేవో కాగితాలు. జూనియర్ ఇంజనీరు రామానుజం, సూపర్ వైజర్ శ్యాంప్రసాద్ నా ఎదురుగా కూర్చున్నారు.

రామానుజం బ్లూ ప్రింటును బల్లమీద పరిచాడు.

ప్రొక్లయినర్‌లు ఇప్పుడు పనిచేస్తున్న ప్రదేశాన్ని చూపించాడు.

''వంతెనలు ఎక్కడ కట్టవలసిందీ నిర్ణయమయిపోయిందిగదా''

''అయిపోయిందండీ''

''మరి అక్కడ పనులేమైనా మొదలుపెట్టారా?''

''లేదు''

''ఎందుకని?''

''కాలవ తవ్వటం పూర్తయింతరువాత వంతెనలు కట్టటంలో సౌలభ్యముంటుందిగదా అని''

''సంపత్‌కుమార్‌గారి ఉద్దేశ్యమేమిటి?''

'' ఆయనా అదే బాగుంటుందన్నారు''

''చీఫ్ ఇంజనీరు గారి దాకా వెళ్ళిందా ఈ విషయం''

''ఒకసారి వారు సైట్ ఇన్‌స్పెక్షన్‌కు వచ్చినపుడు సంపత్‌కుమార్ గారు ఆ విషయం చెబితే- మీ యిష్టం, మీకు ఎలా వీలుగా వుంటే అలా చేయండి. పనులు మాత్రం అనుకున్న సమయానికి అయిపోవాలి అన్నారు''

నేను కాసేపు మౌనంగా వుండిపోయాను. నేను ఆలోచనలో పడ్డట్లుగా గమనించి వాళ్ళు మాటలాపి నా వంక చూస్తున్నారు.

పక్కన టైపుమిషన్ మోత తప్పా అంతా నిశ్శబ్దంగా వున్నది.

''గౌరీ! టీ పట్టుకురా వెళ్ళి''జూనియర్ ఇంజనీరు అంటుండగా నేను తలెత్తాను.

తడిక తలుపుకు అవతల పక్కనుంచి నాకు ఒక్క క్షణం ఓ నల్లటి సగం మొఖం, ఒక కన్ను, పాత రూపాయంత కుంకుమ బొట్టు కనబడినయి. చక్కటి కొండపల్లి బొమ్మలా వున్నది ఆ అమ్మాయి మొఖం.

ఇక్కడ ఆఫీసు శుభ్రం చేస్తూ, కావాల్సినవి అందిస్తుండే మనిషి అయి వుండవచ్చు ఆమె!

నేను బ్లూ ప్రింటువంక మరోసారి చూశాను.

''ప్రొక్లయనర్‌లు ఎన్ని వున్నాయి మనదగ్గర?''

''రెండు... కావాలంటే మరో రెండు విజయవాడనుంచి తెప్పించుకోవచ్చు. కాంట్రాక్టర్ స్థోమత కలవాడే!''

నేను ఆలస్యం చేయలేదు. ''నా ఉద్దేశ్యంలో కాలవ తవ్విన తరువాత కంటే ఒకేసారి ఆ పనీ ఈ పనీ చేయిస్తే బాగుంటుందని.. యిరవై వంతెనలకు కాంక్రీటు ఫౌండేషన్‌లు వేయాలి... శ్లాబ్ వేయాలి.. క్యూరింగ్ కావాలి.. రెయిలింగ్ వేయాలి.. కాలువ తవ్వేలోగా ఆ పని పూర్తయిందనుకోండి.. గ్రామాల లోనుంచి పొలాల్లోకి బండ్లు వెళ్ళటానికి ఏ ఇబ్బందీ వుండదు.. మన కాలవ పని సాఫీగా నడిచిపోతుంది. అవునూ.. కాంట్రాక్టరు ఎవరు... ఒకసారి ఫోను చేసి రేపు నన్ను కలవమని చెప్పండి'' అన్నాను.

నలుపైనా కళగల మొఖం. ఉతికిన చీర కట్టుకుంది. వయస్సును ఎక్కువ చేసుకుంటున్నట్లుగా పెద్ద బొట్టు పెట్టుకున్నది. కళ్ళు కూడా చాలా పెద్దవి. తెల్లటి కనుగుడ్ల నడుమ నల్లటి పాపతో మెరుస్తూ అటూ యిటూ కదులుతున్నయి... ముక్కుకు బేసరి...

టీలు వచ్చినయి. తడికవతల కనబడ్డ అమ్మాయే తెచ్చింది.

నలుపైనా కళగల మొఖం. ఉతికిన చీర కట్టుకుంది. చిన్నపిల్లయినా వత్తయిన జుట్టును చుట్టగా చుట్టుకున్నది. వయస్సును ఎక్కువ చేసుకుంటున్నట్లుగా పెద్ద బొట్టు పెట్టుకున్నది. కళ్ళు కూడా చాలా పెద్దవి. తెల్లటి కనుగుడ్ల నడుమ నల్లటి పాపతో మెరుస్తూ అటూ యిటూ కదులుతున్నయి... ముక్కుకు బేసరి...

నేను ఆ అమ్మాయినే చూస్తున్నట్లుగా గమనించిందల్లే వున్నది చటుక్కున తల వంచుకున్నది. నేను తల తిప్పుకున్నాను.

తరువాత అరగంటకు సంపత్‌కుమార్‌ను విజయవాడలో దించిన జీపు తిరిగి వచ్చింది.

''మనం ఎక్వైర్ చేసిన సైట్లోనుంచి వెళ్ళలేం. ఊళ్ళలోనుంచి వెళ్ళాలి''

''ఓకే.. ఈరోజే మొత్తం వెళ్దామని కాదు. ముందు పని జరుగుతున్న చోటుకు వెళ్దాం. అక్కడ జరుగుతున్న తీరు చూస్తే నేనూ ఒక అంచనా వేసుకోగలుగుతాను''

అంతా జీపెక్కాం.

ఒక్క టైపిస్టే వున్నాడు అక్కడ.

తలుపు దగ్గర గౌరి. ఆమె నున్నగా దువ్వుకున్న తలలో పెట్టుకున్న మందారాలు అప్పుడే ఉదయిస్తున్న సూర్యుడిలా వున్నాయి. మరో పక్కన పాతిక దాకా గుడిసెలు వున్నయి. వాటిముందు పిల్లలు ఆడుకుంటూ కనబడ్డారు.

* * *

మరునాడు ఉదయం నేను జీపు దిగి ఆఫీసులో కాలు పెట్టేటప్పటికి గౌరి ఒక్కతే బల్లలు తుడుస్తూ కనబడింది. నన్ను చూస్తూనే పక్కకు తప్పుకొని, ఓ పక్కగా స్టూలుమీద పెట్టిన కూజాను తీసుకుని బయటకు వెళ్ళిపోయింది. విశాలమైన మొఖంలో పెద్దకళ్ళు ఓ క్షణంపాటు తడబడటం, రెప్పలు టపటపలాడించటం గమనించాను.

టైం చూశాను తొమ్మిది గంటలయింది.

ఇంకా ఎవరూ రాలేదు. డ్రైవరు నా భోజనం క్యారియర్ తెచ్చి ఓ పక్కగా ఖాళీగా వున్న టేబుల్ మీద పెట్టి వెళ్ళాడు.

మంచినీళ్ళు పట్టుకొని గౌరి ఎప్పుడు లోపలకు వస్తుందా అన్నట్లుగా తలుపు వంకే చూస్తున్నాను. నిన్న గమనించలేదు గాని ఆ అమ్మాయి పైకి కనబడుతున్నంత చిన్నపిల్లేం కాదు. ఇరవై ఏళ్ళదాకా వయసు వుంటుంది. మనిషి శుభ్రంగా వుండటంతో నలుపైనా అందంగానే కనబడుతున్నది. అందునా వయసుమీద ఉన్నదేమో అవయవ సౌష్టవం ఇతరుల చూపులను తనమీదకు పదే పదే లాక్కునేలా చేస్తున్నది.

''మీదేవూరు?'' నేనే పలకరించాను నీళ్ళ కూజాను స్టూలు మీద పెడుతున్న గౌరిని.

''పడమట నుంచి వచ్చామండి''

''మీ కుటుంబమంతానా?''

''మా అమ్మా, నాన్నా, అన్నయ్య కూడా ఇక్కడే కూలిపని చేస్తారండి''

''ఉండటమెక్కడ?''

''ఎదురుగా గుడిశెలేసుకున్నాం గదండీ''

ప్రతి మాటకు కళ్ళు తిప్పటం ఆమెకు మరో ఆకర్షణ. పెద్దపెద్ద కళ్ళ చక్రాల్లా తిరుగుతుంటే చూడటానికి చాలా బాగున్నయి. ''మధ్యాహ్నం మీరిక్కడే భోజనం చేస్తారా?'' గౌరే అడిగింది.

''దేనికి?''

''ప్లేట్లూ, గ్లాసులూ కడిగి పెడదామని'' అన్నది.

''నా భోజనం క్యారియర్ టేబుల్ మీద ఉన్నది గదా'' అన్నాను దానిని చూడలేదా అన్నట్లుగా.

మొఖం పక్కకు తిప్పింది. ఒక్క క్షణం అటు

చూసి 'సరే' అన్నట్లుగా తల ఊపింది. పక్కగదిలోకి తడిక తలుపు తీసుకువెళ్ళి రెండు నిముషాల్లోనే ప్లేట్లు, గ్లాసులు ఓ ట్రేలో పెట్టుకుని బయటకు వచ్చింది.

''ఎంతసేపే నీ కడుగుడు.. అయ్యగారికి టీ తెచ్చిపెట్టావా? సార్ వచ్చేటప్పటికి అన్నీ రెడీగా వుండాలి. పనిలో తాత్సారం చేశావో నీ ఉద్యోగం రెండు నిముషాల్లో ఊడబెరికి పారేస్తారు సారు'' అరుచుకుంటూ ఓ వ్యక్తి లోపలికి వచ్చాడు.

నిన్న చూడని మనిషి. సన్నగా పొడుగ్గా వున్నాడు. మధ్య పాపడి తీసుకొని కళ్ళజోడు పెట్టుకుని వున్నాడు. చంకలో ఓ లెదర్ బ్యాగు. అతడు నా ముందు నిలబడుతూనే ''నమస్కారం సార్! నిన్న పని హడావుడిలో పడి తమరి దర్శనం చేసుకోలేకపోయాను. నా పేరు నాగరాజు అండీ.. లేబర్‌ని సప్లయ్ చేస్తుంటాను. జగన్నాథం బాబుగారు నాకు ఈ పనిని సబ్‌కాంట్రాక్టు ఇచ్చారు. నిన్ననే మిమ్మల్ని చూడలేనందుకు నన్ను క్షమించాలి'' అన్నాడు వినయంగా వంగి రెండుచేతులూ జోడించి నమస్కరిస్తూ.

అతడు నోరు తెరిస్తే జర్దాకిళ్ళీలు నమిలీ నమిలీ గారపట్టిన పళ్ళు అసహ్యంగా కనబడుతున్నాయి. అతడి మాటతీరు, అతి వినయం నమ్మదగ్గ మనిషిలా అనిపించలేదు.

''కూర్చో''

''అమ్మమ్మ.. తమరి ముందు నేను కూర్చోవటమా! నేను చాలా చిన్నవాడిని సార్.. మీకేం కావాలన్నా నాకు మాట మాత్రం చెప్పండి ఏర్పాటు చేస్తాను. నా వలన ఎటువంటి లోటూ మీకు రాగూడదు'' అన్నాడు చేతులు నలుపుకుంటూ.

రామానుజం, శ్యాంప్రసాదు వచ్చారు. టైపిస్టు వచ్చాడు. వాళ్ళను చూస్తూనే నాగరాజు మరింత ఒదిగి పక్కకు నిలబడ్డాడు.

''మీరంతా ఎలా వస్తారు ఇక్కడకు?'' నేను రామానుజాన్ని అడిగాను- విజయవాడనుంచే వస్తుంటే నాతోపాటే జీపులో తీసుకురావచ్చని.


''మేం ఇక్కడే పక్క విలేజిలో వుంటున్నాం. మాకిద్దరికీ స్కూటర్లు వున్నాయి. శ్రీనివాసు మా బంధువే. నా దగ్గరే వుంటాడు'' అన్నాడు టైపిస్టు వంక చూస్తూ.

''నేను మరోసారి తమరి దర్శనం చేసుకుంటాను.. శెలవిప్పిస్తే వెళతాను.. ఒసేయ్ గౌరీ! సార్లకు టీ పట్టుకురా పో.. నేను చెప్పానని చెప్పు. బాగా చేయమను ఆర్మ్ఖాన్ని'' అంటూ నాగరాజు బయటకు వెళ్ళిపోయాడు.

తరువాత కాంట్రాక్టరు జగన్నాథం రావటంతో జీపు తీసుకొని అంతా కాలవ తవ్వుతున్న ప్రదేశానికి

## షారూక్ అన్నీ నేర్పిస్తాడు

స్వదేశ్ సినిమా హిట్ కాకపోయినా గాయత్రి జోషికి మంచి పేరు తెచ్చింది. ఆ సినిమాలో తన నటనతో గాయత్రి ఒక మెరుపులా మెరిసింది. యాడ్ ఫిలిమ్స్‌లో ఎక్కువగా కనిపించే ఈ అమ్మాయికి ఎప్పటి నుంచో అవకాశాలు వస్తున్నాయి. కాని మంచి సినిమాకోసం ఎదురుచూసింది. లగాన్ ఫేం అశుతోష్ ఆ అవకాశమిచ్చాడు. ''షారూక్ పక్కన నటించడమే అన్నిటికంటే కష్టమైన విషయం. మనకు నటనంటే ఏమిటో తెలియకపోయినా సరే, అన్నీ అతనే నేర్పిస్తాడు'' అంటుంది గాయత్రి. కారణం తెలియదుగానీ మీడియా ఈ అమ్మాయికి చాలా అన్యాయం చేసింది. అస్సలు పట్టించుకోకుండా వదిలేసింది.



వెళ్ళాం.

రామానుజం అన్నాడు ''కాలవ పదడుగులు లోతండి, ఆ తవ్విన మన్నును అటూ యిటూ అయిదడుగుల ఎత్తున పోస్తున్నాం''

రెండు ప్రొక్లయినర్లూ వాటి పని అవి చేసుకుపోతున్నాయి. వాటి వెనగ్గా వందగజాల దూరంలో కూలీలు కాలవ లోపల హెచ్చుతగ్గులు సరిచేస్తున్నారు. ఆపైన గట్టుమీద మట్టినికూడా సర్దుతున్నారు.

''గ్రైనైట్ల సప్లయి ఇంకా మొదలవ్వలేదా?'' కాంట్రాక్టర్‌ని అడిగాను.

''వేయిస్తానండి''

''మీరు పని మొదలు పెట్టి మూడు నెలలయింది గదా ఇంతవరకూ వాన పడలేదా?''

''రెండుమూడు సార్లు పడిందండి''

''మరి గట్టు సెటిల్ అయ్యే వుంటుంది గదా. రాళ్ళ తాపటం కూడా మొదలుపెడితే మరోసారి వాన వచ్చినా మట్టికిందకు జారదు''

''అలాగేనండి''

''నేను నిన్ననే రామానుజం గారికి చెప్పాను. వంతెనలు కట్టాల్సిన చోట మార్కింగ్ తీసుకుని ఎర్త్ వర్క్ మొదలు పెట్టండి.. మరో ప్రొక్లయినర్ తెప్పించండి''

''అలాగేసార్. మూడు నెలలయినా పని మొదలు పెట్టి ఇంతవరకూ ఒక్క బిల్లూ పాసుకాలేదు. నేను పదిచోట్ల పనిచేస్తుంటాను కాబట్టి డబ్బు రొటేట్ చేయగలుగుతున్నాను. మీరు ఆ విషయంలో నాకు సాయం చేయాలి''

నేను జూనియర్ వంక చూశాను– ఆలస్యం దేని కన్నట్లుగా.

''ఎమ్‌బుక్కులు రెడీగానే వున్నాయి సార్. ఒక్కసారి చెక్‌చేసి రెండ్రోజుల్లో బిల్లు తయారు చేయిస్తాను''

''శాంక్షన్లు అన్నీ వచ్చినయ్యా.. లేకపోతే ఆ ఇబ్బందులేమైనా వున్నయ్యా''

''అవేం లేవండి. మీరు బిల్లిస్తే సూపరింటెండెంట్ ఇంజనీరు గారి ఆఫీసులో నా తిప్పలు నేను పడతాను''

ఒంటిగంటదాకా తిరిగి ఆఫీసుకు వచ్చేశాం.

కిటికీలకు కట్టిన వట్టివేళ్ళ తడికలకు నీళ్లు పోస్తోంది గౌరి.

''కూలర్ పంపించమంటారా?'' కాంట్రాక్టరు అడిగాడు. '' ఎండలు బాగా వున్నయి''

నేను నుదురు చిట్లించాను. ''వద్దు''

నాకు ఇలాంటి ఫేవర్లు అంగీకరించటం ఇష్టం లేదు. 'ఊ' అంటే వెంటనే పంపిస్తాడు. తరువాత నాలుగు రోజులు తిరక్కుండానే ఓ తప్పుడు పనిని రూల్సు ప్రకారమే చేసినట్లుగా సంతకం పెట్టమంటాడు.

మాకు కావాల్సినంత ఆస్తి వున్నది. దొడ్డిదార్లు తొక్కవలసిన అవసరం నాకు లేదు.

మా మామగారు ఐఏఎస్ ఆఫీసరు.

కాంట్రాక్టరు అటు వెళ్ళగానే గౌరి నా క్యారియర్ వున్నచోట మరోసారి తుడిచి ప్లేటు, గ్లాసు పెట్టింది. శుభ్రంగా కడిగిన గాజు గ్లాసులో మంచినీళ్ళు పోసి పెట్టింది. కుర్చీ చేతిమీద నాప్‌కిన్ వేసింది.

చేతులు కడుక్కువచ్చి క్యారియర్ విప్పుతుండగా తలుపు పక్కన నిలబడింది– నాకేమైనా కావాల్సి వస్తే యివ్వటానికి అన్నట్లుగా.

ఆమె కట్టుకున్న ఎర్రటి చీర ఆ గదిలోకి మరింత వెలుగును ప్రసరింపజేస్తున్నది.

* * *

మూడు రోజుల తరువాత ఓ ఉదయం నేను జీపులోనుంచి దిగుతుండగానే చూశాను హడావుడిగా ఓ కుర్రవాడు మా ఆఫీసు గదిలోంచి బయటకు రావటం. వస్తూనే మా పక్కనుంచి తలవంచుకొని వడివడిగా వెళ్ళిపోవటం.

అతని నడకలో తత్తరపాటు నన్ను కించిత్ ఆశ్చర్యపరిచింది.

నేను లోపలికి వెళుతూనే గమనించాను. గౌరి నేను భోజనం చేసే టేబుల్‌ను నీళ్ళు చల్లి తుడుస్తోంది. అక్కడ ఇంకెవ్వరూ లేరు.. అంటే అతడు గౌరి కోసమే వచ్చాడన్నమాట.

నా భ్రుకుటి ముడిపడింది.

నేను నా కుర్చీలో కూర్చుంటూ '' ఇప్పుడు వెళ్ళిన అతను ఎవరు?'' అన్నాను తలవంచుకొని

ఇవ్వాళ ముడి బదులు జడ వేసుకుని పూలు పెట్టుకున్నది. ఒత్తయిన జుట్టు పిరుదుల దాకా వుండి అందంగా వున్నది. లైటు నీలం చీర. ఆ అమ్మాయి గనుక నల్లని నలుపు గాకుండా వున్నట్లయితే ఓ తారలా వెలిగిపోయేది.

పనిచేస్తున్న గౌరినే చూస్తూ.

చటుక్కున తలెత్తి నావంక చూసింది. ఆమె కనురెప్పలు టపటపలాడుతున్నాయి.

''ఎవరండీ?'' అమాయకంగా మొఖంపెట్టింది.

''నేను జీపు దిగుతుండగా ఇక్కడనుంచి వెళ్ళిపోయాడే అతను'' చికాగ్గా అన్నాను.

''శంభు అండి''

''అదే అతడు ఎవరు అంటున్నాను''

''మా ఊరు అతనేనండి.. తాపీ పని చేస్తాడు''

నేను మాట్లాడలేదు. తన ఊరివాడు అంటుంటే ఇంకా నేను మాట్లాడేదేమున్నది. ఒక్కసారి ఆ అమ్మాయి వంక కన్నార్పకుండా చూసి తల వంచుకున్నాను.

ఇవ్వాళ ముడి బదులు జడ వేసుకుని పూలు పెట్టుకున్నది. ఒత్తయిన జుట్టు పిరుదుల దాకా వుండి అందంగా వున్నది. లైటు నీలం చీర. ఆ అమ్మాయి గనుక నల్లని నలుపు గాకుండా వున్నట్లయితే ఓ తారలా వెలిగిపోయేది.

రెండు రోజుల తరువాత ఓ రోజు నా క్యారియర్ టేబుల్‌మీద పెట్టి, ప్లేట్లూ, గ్లాసులూ సర్దుతున్నప్పుడు అడిగాను ''నువ్వేమైనా చదువుకున్నావా?'' అని.

''మాకెక్కడ వీలవుతుందండీ. కూలీ తీసుకు వెళితేనే మాకు రోజులు గడిచేది''

''మీ ఇంట్లో అందరూ పనిచేస్తున్నారంటివి గదా''

''ఎవరి కష్టం వాళ్ళదే. వాళ్ళు కష్టపడుతుంటే నేను కూర్చొని ఎలా తింటానండి?'' అన్నది కళ్ళు గుండ్రంగా తిప్పుతూ.

''నీకెంత ఇస్తారేం ఇక్కడ''

''నెలకు ఐదొందలు ఇస్తారండి నాగరాజుగారు''

''అంతేనా?'' ఆశ్చర్యంగా అడిగాను. ఈరోజుల్లో అయిదొందలు ఏ లెక్కన. రోజుకు యిరవై రూపాయలు గూడా పడలేదు. నా మాటకు స్పందిస్తూ, ''ఆయన అదే ఎక్కువంటారండి నేను చేసే పనికి'' అన్నది.

మధ్యాహ్నం టైపిస్టును అడిగి లేబర్ బిల్లుల ఫైలు తీసుకొని చూశాను. ఆఫీసులో పనిచేసే వాళ్ళకు మేం ఇస్తున్నది నెలకు తొమ్మిది వందలు. అంటే నాగరాజు తన కమీషన్ కింద నాలుగు వందలు తీసుకుంటున్నాడన్నమాట. మిగతా కూలీల దగ్గర ఎంత కొట్టేస్తున్నాడో!

మరునాడు సాయంత్రం నాగరాజు నా గదిలోకి వచ్చి, వినయంగా రెండు చేతులూ జోడించి వంగి నిలుచున్నప్పుడు అడిగాను.

''లేబర్‌ను ఎంతమంది కావాలన్నా నువ్వు సప్లయ్ చేయగలవా?''

''మీ దయ వుంటే తప్పకుండా చేయగలుగుతానండి''

ఆ మాటల వలన అర్థమయింది అతడు మహా ధూర్తుడని.

''నీ రేటెంత?''

''ఎంతంటే ఎంతని చెప్పమంటారు సారు. ఈ కూలీ వాళ్ళను అసలు నమ్మటానికి వీల్లేదండి. సగం మంది పనిదొంగలు. తక్కువ రేటుకు వస్తున్నారు గదా అని వాళ్ళను తెచ్చిపెడితే నా మాటకు విలువ పోతుంది.. నా పరువు పోతుంది.. పైగా మీలాంటి పెద్దలు పనిగాక ఇరకాటంలో పడతారు.. అందుకే పరీక్షచేసి ఎన్నుకొని మరీ తెస్తానండి.. దాంతో మీరిచ్చే రేటుమీద నాకు మిగిలేది అంతంతమాత్రమే. మనిషికి రోజుకు అయిదు రూపాయలు దొరుకుతయ్యండి''

నేను అడిగిందానికి అతడుసూటిగా సమాధానం చెప్పలేదు. ఇంకా విపులంగా అడగటం అనవసరమనిపించింది. మనిషికి అయిదుగాదు, పదిహేను, యిరవై రూపాయల దాకా మిగులుతుంది.

''నీకు పెళ్ళయిందా?''

''లేదండి! పెళ్ళయ్యేలోగా అన్నీ సమకూర్చుకోవాలి గదండీ. అందుకే ఈ శ్రమమంతా. గౌరిలాంటి మంచిపిల్ల దొరికితే చేసుకోవాలని వుందండి. కాని దాని పోకులకే నా సంపాదనంతా సరిపోయేటట్లున్నదండి'' అతడు పెద్దగా నవ్వాడు గారపట్టిన పళ్ళన్నీ బయటపెట్టి.

స్టోర్‌రూమ్‌లో ఏదో కిందపడి భళ్ళున పగిలిన శబ్దమయింది. మరుక్షణంలోనే గౌరి విసురుగా బయటకు వెళ్ళటం గమనించాను.

* * *

విజయవాడ నుంచి ఓరోజు ఉదయాన్నే ఆఫీసుకు వస్తుండగా నా శ్రీమతి పిల్లవాడిని తీసుకుని

నాతో బయల్దేరింది. సీతానగరంలో వున్న రాముల వారి గుడిని చూడాలనేది ఆమెగారి కోరిక. కాదనేందుకు ఏమున్నది. కాస్త పెందరాళే బయల్దేరాం. గుడి చూసింతరువాత నేను సైటు దగ్గర దిగి ఆమెను జీపులో ఇంటికి పంపాలనేది ఆలోచన.

అనుకున్నట్లుగానే గుడిచూసి సైటు దగ్గరకు వచ్చాం.

అప్పటికే గౌరి నా గది శుభ్రం చేసి వాకిటి దగ్గర నిలబడి వున్నది.

ఆరోజు తెల్లటి చీర కట్టుకున్నది. చుట్ట చుట్టుకొని మందారాలు పెట్టుకున్నది. నుదుట వెడల్పయిన కుంకుమ బొట్టు. బాగా పౌడరుకూడా రాసినట్లుంది నల్లటి మొఖం మీద స్పష్టంగా కనబడుతున్నది.

మమ్మల్ని చూస్తూనే పక్కకు తప్పుకున్నది.

మేం లోపలకు వెళ్ళగానే వచ్చి గాజు గ్లాసులతో మంచినీళ్ళు తెచ్చిపెట్టింది మాముందు.

ఈరోజు ఎందుకనో ఇంకా స్టాఫ్ ఎవరూ రాలేదు.

''టీ తెమ్మంటారా సారు'' అన్నది తలుపు దగ్గర నిలుచొని.

''తీసుకురా.. మన గ్లాసులు తీసుకు వెళ్ళు. బాగా చేయమని చెప్పు''

గౌరి అటు వెళ్ళగానే అడిగింది నా భార్య '' ఈ పిల్లేనా ఇక్కడ మీకు కావాల్సినవన్నీ అందించేది? గజ్జల గుర్రంలా వున్నది పనిచేసే రకమేనా?'' అంది కాస్త నుదురు చిట్లించి.

''అవును! మనింటికి పంపమంటావేమిటి.. నీకు సాయంగా వుంటుంది. వంటచేయమన్నా చేస్తుంది''

ఆవిడగారి మొఖం చిటపటలాడటం గమనించాను. నవ్వొచ్చింది. ఆపుకోలేక నవ్వేశాను. ''ఆడ వాళ్ళకు ప్రతిదీ అనుమానమే.. ఆపైన దాని సోదరి ఈర్ష్య ఎప్పుడూ బుర్రమీద స్వారి చేస్తూనే వుంటుంది.. సరేలే.. నువ్వేం అనుకున్నా ఈ ఉద్యోగం నాకిక్కడ రెండేళ్ళవరకూ తప్పదు.. సంపత్ కుమార్ తెలివిగా నా నెత్తిన రుద్దేసి చేతులు దులుపుకున్నాడు'' అన్నాను.

అదీ ఏమనుకున్నదో నవ్వేసి, ''సరేలేండి. అదృష్టవంతుల్ని చెరిచేవారూ లేరు అని ఊరికినే అన లేదు''

''నోరు జారబోకు. చాలా అసహ్యంగా వుంటుంది'' అన్నాను సీరియస్‌గా మొఖం పెట్టి.

గౌరి ట్రేలో రెండు టీ గ్లాసులూ, రెండు కాల్చిన మొక్కజొన్నకండెలూ పెట్టుకు తీసుకు వచ్చింది.

''ఫైన్ యార్.. నీకు యిష్టమైన చిరుతిండి కూడా వచ్చేసింది. కానిచ్చేయ్'' అన్నాను వాటిని చూస్తూనే.

''సారు! మ్యాట్నీ సినిమాకి బెజవాడ వెళ్ళమంటారా?'' అన్నది కళ్ళు తిప్పుతూ, మొఖం ఎర్రబడగా తలవంచుకొని నసుగుతున్నట్లుగా.

నాకు అదే మంచి అవకాశమనిపించింది– మా ఆవిడ మనస్సును కూడా బాగుచేయటానికి. నేను నవ్వుతూ ''శంభు రమ్మన్నాడా ఏమిటి?'' అన్నాను.

ఆ నల్లటి మొఖాన్ని సిగ్గు అలుముకోవటం స్పష్టం కనబడింది నాకు. తల ఊపుతూ, '' ఇవ్వాళ పనిలేదుట.. వస్తావా అని అడిగాడు తనే'' అన్నది.

''వెళ్ళు'' అని నేను అనటం ఆలస్యం ''మీరు టీ తాగితే గ్లాసులు కడిగిపెట్టి వెళతాను'' అన్నది ఆనందంగా.

''శంభు ఎక్కడ?''

''వస్తానన్నాడు ఇక్కడకు''

''అయితే ఇద్దరూ అమ్మగారితో పాటు జీపులో వెళ్ళండి''

గౌరి బయటకు ఉర్రుమన్నది.

మా ఆవిడ మొఖం ప్రసన్నమవ్వటం నాకు ఊరటకలిగించిందనేది నిజం.

* * *

మూడు రోజుల తరువాత ఒకరోజు ఉదయం నేను ఆఫీసు ముందు జీపు దిగుతున్న సమయానికి అక్కడ నాగరాజు వీరంగం వేస్తూ కనబడ్డాడు. ఒక పక్కగా గౌరి నిలబడి మొఖాన రెండు చేతులూ పెట్టుకొని ఏడుస్తోంది.

నన్ను చూస్తూనే మరింత రెచ్చిపోతున్నాడు.

''పనిచేయని వాళ్ళంటే నాకు పరమ అసహ్యం. నేను మీరు వచ్చే టైంకు గంటముందు వచ్చి అంతా శుభ్రం చేయమని చెప్పాను.. రాణిగారిలా ఇప్పుడు దిగింది.. నిన్నటికి నిన్న మీరు అటు సైటు దగ్గరకు వెళ్ళారో లేదో– ఇటు ఆ అడ్డగాడిద వచ్చాడు.. ఇద్దరూ కలిసి తైతక్కలాడుతున్నారు. నా పరువేం కావాలి. రేప్పొద్దున మీరు నిలవేసి 'నాగరాజు! ఇలాంటి మనిషినా నా దగ్గర పెట్టింది' అని అన్నారనుకోండి నేను తలకాయ తీసుకువెళ్ళి కృష్ణలో పారేయాలి.. సిగ్గులేని మనుష్యులు. సంపాదన ఎక్కువయితే కలాయింపూ ఎక్కువవుతుంది. ఇలా అయితే రేపటినుంచి నువ్వు రావద్దు. పని ఇప్పించండి మహాప్రభో అని లక్ష మంది అడుగుతున్నారు. ఇవ్వలేకనా.. ఆ.. ఇవ్వలేకనంటావా?''

''నాగరాజూ!'' నేను అనునయంగా అన్నాను.

''మీరుండండి సారూ! డిసిప్లిన్ లేని మనుష్యలను నేను సహించను'' అన్నాడు గారపట్టిన పళ్ళను కరకరా కొరుకుతూ.

నేను లోపలికి వెళ్ళిపోయాను.

నాగరాజు ఇంకా అరుస్తూనే వున్నాడు.

రామానుజం వంకచూస్తే, అతడు నవ్వేసి ''వాడు అంతేలేండి.. అప్పుడప్పుడూ తిక్కరేగుతూంటుంది'' అన్నాడు.

''ఇవ్వాళ జగన్నాధంగారు వస్తున్నారా? వంతెనలకు ఎన్నిచోట్ల మార్కింగ్ ఇచ్చారు'' అడిగాను.


''ముందు రామాపురం దగ్గరికి అయిపోయినయి. ఎర్త్‌వర్కు రేపు మొదలు పెడదామని నాగరాజుకు చెప్పాను మరో నలుగురిని అక్కడికి పంపమని. జగన్నాధం గారు నిన్ననే మరో ప్రొక్లయినర్ పంపిస్తానన్నారు''

''వంతెన వెడల్పు ఎంత?''

''పన్నెండడుగులండీ''

''లేబరు మస్టర్‌రోల్ ఏరోజుది ఆరోజు సాయంత్రం రావటం లేదు. సూపర్‌వైజర్‌కు కబురు చేయండి. అంతేకాదు మీరు అప్పుడప్పుడూ చెప్పకుండా వెళ్ళి, హాజరు పట్టీలో వున్నవాళ్ళంతా స్పాట్ మీద వున్నారో లేరో చూడాలి'' అన్నాను.

మధ్యాహ్నం నా భోజనానికి ప్లేట్లు అమరుస్తు



## ఎక్స్‌పోజింగ్‌కి వ్యతిరేకం

'తేరా మేరా ప్యార్' విడియో ఆల్బమ్‌లో నటించి పేరు తెచ్చుకున్న నిమ్రత్‌కౌర్ దృష్టి ఇప్పుడు బాలీవుడ్‌పై పడింది. కోకకోలా లాంటి పెద్ద యాడ్స్‌లో నటించిన నిమ్రత్‌కి ఆత్మ విశ్వాసమెక్కువ. ''ఒళ్లంతా చూపించడానికి నేను వ్యతిరేకం. దాస్తేనే అందానికి విలువ. అంతా చూపిస్తే ఇంకేముంది. కథ నచ్చితేనే సినిమాల్లో యాక్ట్ చేసేది'' అంటోంది. అసలు అవకాశాలు రాకుండానే ఇన్ని కబుర్లెందుకమ్మా.

న్నప్పుడు గౌరిని అడిగాను.

పొద్దుటినుంచి గౌరి మాట ఎక్కడా వినిపించలేదు. మౌనంగా తన పని చేసుకుపోతోంది. చాలా దిగులుగా వున్నట్లనిపించింది. నాగరాజు పొద్దున చేసిన గొడవ అయివుండవచ్చు దానికి కారణం.

''ఎందుకు నాగరాజు పొద్దున్నే కేకలు వేస్తున్నాడు?''

ఉలిక్కిపడ్డట్లు తలెత్తి నావంక చూసింది.

''ఎప్పుడూ వుండే గొడవే లేండి''

''అదే.. ఏవిటని?''

ఒక్క క్షణం సంశయిస్తున్నట్లుగా ఆగి, ''నిన్న తనతో సినిమాకు రమ్మన్నాడు.. రానన్నాను- అదీ కోపం.. మొన్న శంభూతో ఎట్లా వెళ్ళావు అంటాడు. శంభు మా వూరి వాడు. నాకు తెలిసిన వాడు. త్వరలో మేం మనువాడబోతున్నాం'' అన్నది తల వంచుకొని చిన్నగా.

నల్లటి ఆమె మొఖం ఆ క్షణాల మరింత నల్లబడి వున్నది.

అంటే నాగరాజు ఆమెను కోరుతూ, అందుకు ఇష్టపడక పోవడంతో ఈవిధంగా హింసిస్తున్నాడన్న మాట.

''నన్నేమైనా మాట్లాడమంటావా?'' అన్నాను ఆమె మాటలకు జాలిపడుతూ.

''వద్దండి. మావాళ్ళంతా ఇక్కడే వున్నారు గదా. వాళ్ళే ఏదో ఆలోచిస్తారులెండి''

గౌరి చిన్నపిల్లకాదు. వయస్సుతో పాటు మేధస్సు కూడా సమపాళ్ళలో పెరిగిందనేందుకు ఆమె మాటలే నిదర్శనం. ఎందుకంటే తరువాత నేను రామానుజంతో ఆ విషయమే అంటే చాలా తేలిగ్గా నవ్వేస్తూ అతడూ అదే అన్నాడు. ''ఇవి వాళ్ళకు మామూలు గొడవలు. మనం కల్పించుకోకూడదు. కల్పించుకున్నామే అనుకోండి.. ఆ నాగరాజుగాడు మనకూ దానికీ లింకుపెట్టి నానా యాగీ చేసినా చేసేస్తాడు.. వాడు వట్టి వెధవ.. వాళ్ళే ఏదో పంచాయితీ పెట్టేసి ఈ గొడవను సామరస్యపూర్వకంగా సరిచేసేసుకుంటారు''

నా ఉద్యోగం ఇంతవరకూ పట్టణాల్లో వున్న ఆఫీసుల్లోనే. సైటు మీద పనిచేయటం ఇదే ప్రథమం. అందుకే ఇక్కడ వ్యవహారాలు నాకు అంత త్వరగా అంతుపట్టవు.

పదిహేను రోజుల తరువాత ఒక సాయంత్రం పొద్దుబోయిందాకా నేను సైటు దగ్గరే వుండవలసి వచ్చింది- త్వరలో చీఫ్ ఇంజనీరు గారు ఇన్స్పెక్షన్‌కు వస్తున్నట్లుగా ఫోన్ రావటంతో.

నేను రామానుజాన్ని, శ్యాంప్రసాదును తీసుకుని పనులు జరుగుతున్న ప్రదేశాలకు వెళ్ళి వచ్చాను జీపులో. నేను జేరి నెలయినా కొత్తగా ఒక అరకిలోమీటరు కూడా కాలవ తవ్వటం పూర్తికాలేదు. వంతెనలు కట్టవలసిన ప్రదేశాల్లో రెండుచోట్ల మాత్రమే పనులు జరుగుతున్నాయి.

కంట్రాక్టరు జగన్నాధాన్ని మరో ప్రొక్లయిన్ కూడా తెప్పించమన్నాను.

నాగరాజు కనబడలేదు. అతడి కోసరం మనుష్యుల్ని పంపిస్తే తిరిగి తిరిగి అతడిని సాయంత్రం ఆరుగంటలకు గాని పట్టుకురాలేకపోయారు. అందునా అతడు ఆఫీసు దగ్గరికి వచ్చేటప్పటికి బాగా తాగి వున్నాడు.

వస్తూనే ''ఏదది.. సార్లు ఉన్నారనే జ్ఞానం కూడా లేకుండా అప్పుడే ఇంటికి వెళ్ళిపోయిందా. రేపటినుంచీ దాన్ని తీసేస్తున్నాను సారు. నమస్కారం.. ఇలాంటిదాన్ని పెట్టి మీకు ఇబ్బంది కలిగిస్తున్నందుకు నన్ను క్షమించాలి. మీ కాళ్ళు పట్టుకుంటాను మీరేమీ అనుకోవద్దు. రేపటినుంచి చాకు లాంటి కుర్రాడిని మీకిస్తాను సారు'' అన్నాడు తూలిపోతూ. మాటకూడా బాగా తడబడుతోంది.

''వారం రోజుల్లో చీఫ్ ఇంజనీరుగారు ఇన్స్పెక్షన్‌కు వస్తున్నారు. రేపటినుంచి ఇంకో పదిమంది మనుష్యులను పెట్టు- తెలిసిందా''పెద్దగా అరుస్తున్నట్లుగా అన్నాను. తాగుబోతులతో మాట్లాడటమంత అసహ్యం మరొకటి లేదు.

''చిత్తం! చిత్తం సార్. పదిమందేమిటి సార్.. వందమంది.. వందమంది అనండి.. లారీల్లో రాత్రికి రాత్రే దించేస్తాను. లైట్లు పెట్టించి పనిచేయించమంటారా.. నాగరాజు [illegible] ఏవనుకున్నారు సార్'' అన్నాడు మీదిమీదికి వస్తూ.

''పో! పోయి రేప్పొద్దునే వచ్చి కనబడు''

ఓ ఆడపిల్లను గురించి అంత అసహ్యంగానూ, హీనంగానూ మాట్లాడుతూంటే అందరికీ నవ్వుగా వున్నదా?
ఆ అమ్మాయికి ఓ మనస్సంటూ లేదా?
నలుగురూ మర్యాదగా చూడాలనే కోరిక లేదా?

విసుగ్గా అరిచాను.

''ఏందుకు సార్.. ఇప్పుడే పంపించేస్తాను మనుష్యుల్ని. నేను తాగలేదు సార్, మా ఇంటి ఓనర్ చస్తే అందరి బలవంతం మీద ఒక్కటంటే ఒక్కటే చుక్కేసుకున్నాను సార్..అంతే! రేప్పొద్దునే వందమందినీ వెంటబెట్టుకుని వచ్చేస్తాను సార్. చిన్నసారు గుడ్‌నైట్.. సూపర్‌వైజర్ సారు గుడ్‌నైట్.. రేపు నా బిల్లు టైపు చేసి పెట్టాలి సారు.. గుడ్‌నైట్'' బయటకు ఊగుకుంటూ వెళ్ళిపోయాడు నాగరాజు.

నాటుసారా తాగడం వల్ల వాడు వెళ్ళినా కంపు వదల్లేదు.

చికాగ్గా కూర్చున్నాను కుర్చీలో. సైటు మీద పని చేసే జూనియర్ ఇంజనీరు, సూపర్‌వైజర్లు కూడా వచ్చారు. కంట్రాక్టరూ వచ్చాడు.

చీఫ్ ఇంజనీరు వచ్చినపుడు ఏర్పాట్లు ఏం చేయాలో, ఏ ఏ ఫైల్సు రెడీ చేయాలో ఆలోచిస్తూ కూర్చున్నాం.

రాత్రి ఎనిమిది గంటలయింది బయటకు వచ్చేటప్పటికి.

ఆకాశంలో చంద్రుడు. పక్కగా కృష్ణానది. అలల మీదగా తళతళలాడుతున్న వెన్నెల. రేకులషెడ్డు ఆఫీసు నుంచి బయటకు వచ్చేటప్పటికి చాలా ఆహ్లాదంగా కనబడింది. ఇట్లాంటి సమయంలో బ్యారేజి మీద శ్రీమతిని, పిల్లవాడిని తీసుకుని నడుచుకుంటూ వెళితే ఎంత బాగుంటుందో!

నా ఆలోచనలను, ఆనందాన్ని కత్తిరిస్తున్నట్లుగా దూరంగా నాగరాజు కంఠం వినబడింది. వాడి కేకలు కర్ణ కఠోరంగా వున్నాయి. బయటకు వచ్చిన మమ్మల్ని చూస్తూనే జీపు డ్రైవరు ఆ గుంపునుంచి పరిగెత్తుకుంటూ వచ్చాడు.

''ఏవంటున్నాడు నాగరాజు?'' నేను నవ్వుతూ అడిగాను.

''వాడొట్టి వెధవసార్. సార్లంతా ఇప్పటిదాకా వుంటే నువ్వెందుకు ఇంటికి వెళ్ళావని గౌరిని తిట్టిపోస్తున్నాడు. తనని పెళ్ళి చేసుకోవాలిట అది. తను చెప్పినమాట వినాలిట. లేకపోతే పదిమందిని తీసుకువచ్చి దాన్ని నడిరోడ్డు మీద పడేసి చెడగొట్టించేస్తాడట'' అన్నాడు పళ్ళన్నీ బయటపెట్టి నవ్వుతూ. ''బాగా గుర్రమెక్కి వున్నాడు సార్''

ఇక్కడ వీళ్ళందరికీ వాడో జోకర్‌లా కనిపిస్తున్నాడు.

నేను చికాగ్గా మొఖం పెట్టాను. '' ఇంకెవ్వరూ లేరా మనకు లేబర్ సప్లయి చేసేటందుకు'' అన్నాను రామానుజంతో రేపు ఈ తాగుబోతు వెధవ చీఫ్ ఇంజనీరు ముందు నన్ను ఎక్కడ అపహాస్యంపాలు చేస్తాడోనన్న భయంతో.

''వీడు తాగినప్పుడు మనిషి కాదు! రేపు నేను చివాట్లు పెడతాలేండి'' అన్నాడు రామానుజం.

''వీడు అంత అసహ్యంగా ఆ అమ్మాయి గురించి అట్లా మాట్లాడుతూంటే ఆ గూడెంలో వాళ్ళంతా నోర్మూసుకు కూర్చోవటమేనా?'' అన్నాను వింతగా.

''పొద్దునే నిషా తగ్గింతరువాత వచ్చి అందరి కాళ్ళూ పట్టుకొని క్షమించమని వేడుకుంటాడు. ఆపైన గట్టిగా ఎదురు తిరిగితే రేపటినుంచి పనిలోకి రావద్దంటాడేమోనని వాళ్ళకు భయం'' అన్నాడు పక పకా నవ్వుతూ రామానుజం.

నాకు ఆ పరిస్థితి ఏ మాత్రం నచ్చలేదు.

ఓ ఆడపిల్లను గురించి అంత అసహ్యంగానూ, హీనంగానూ మాట్లాడుతూంటే అందరికీ నవ్వుగా వున్నదా? ఆ అమ్మాయికి ఓ మనస్సంటూ లేదా? నలుగురూ మర్యాదగా చూడాలనే కోరిక లేదా? ఆ అమ్మాయి ఓ ప్రాణం లేని బొమ్మా ఇలాంటి అనుమానాలకి అతీతురాలవ్వటానికి.

నేను సానుభూతితో గౌరి తరఫున మాట్లాడదామని నోటిదాకా వచ్చినా- 'మనకెందుకు వచ్చిన గొడవసార్! ఏమన్నా అంటే రేప్పొద్దున దానికీ మనకూ లింకు పెట్టేస్తారు అంతా కలిసి' అంతకు ముందు ఒకసారి రామానుజం అన్నమాటలు గుర్తుకు రాగా పెదిమలు బిగించేశాను.

అంత చల్లటి వాతావరణంలోనూ ముందుకు పోతున్న జీపులో చాలా వెచ్చగా ఉన్నట్లనిపించింది.

* * *

రామానుజం చెప్పింది నిజం. మరునాడు వస్తూనే నా కాళ్ళమీద పడ్డాడు నాగరాజు.

''నేను అసలు తాగలేదు సార్. నాకు అలవాటు లేదు. మా యింటి ఓనరు చచ్చాడు. శవాన్ని తగలేసి వచ్చింతరువాత అందరూ తాగాలి. అది ఇక్కడి ఆనవాయితీ- అంటూ బలవంతాన నా నోట్లో పోశారు

సార్'' వాడి మొఖంలో ఏడుపు తక్కువ.

మెలికలు తిరిగిపోతున్నాడు ఆ అవమాన భారాన్ని మోయలేకపోతున్నట్లుగా.

''ఇంకో పదిమందిని తెమ్మనమన్నాను గదా.. వచ్చారా?'' అది నాకు అనవసరం అన్నట్లుగా అసలు విషయంలోకి వచ్చాను.

''ఇవ్వాళ పొద్దునే రావాల్సింది సార్ పడమట నుంచి ఇంకోగ్యాంగు.. రేపు తప్పకుండా వస్తారు సార్. తెల్లవారుతూనే ఫోను చేసి మాట్లాడాను. నన్ను మీరు ఎట్లాగయినా క్షమించాలి సార్''

''చీఫ్ ఇంజనీరు వచ్చిన రోజున మాత్రం తాగబోకు'' అన్నాను నవ్వుతూ.

మరునాడు ఆదివారం. ఎవరూ పనికి ఎక్కరు. పక్క ఊళ్ళో సంత వుంటుంది. శనివారమే ఆ వారపు కూలి డబ్బులు తీసుకుని సరుకులు కొనుక్కోవటానికి వెళతారు అంతా.

నేను, రామానుజం, సూపర్‌వైజర్లూ వచ్చాం పొద్దున్నే.

గౌరి శనివారం కూడా పనికి రాలేదు. రామానుజమే మా అవసరాలకు ఎవరో కుర్రాడిని పిలుచుకు వచ్చాడు. మొన్నటి సంఘటనతో సిగ్గుతో నా ముందుకు రాలేకపోయిందో, లేక మరేదైనా కారణమో తెలియదు.

కాని నాకు గౌరి అంటే సానుభూతి ఏర్పడింది.

* * *

సోమవారం ఉదయం ఏడున్నర గంటలకల్లా నేను జీపులో విజయవాడలో ఇంటిదగ్గర బయల్దేరాను. వచ్చే శుక్రవారం పదిగంటలకల్లా చీఫ్ ఇంజనీరు వస్తున్నట్లుగా వార్త అందింది రాత్రి ఆయన పిఏకు ఫోను చేస్తే.

శ్రీమతికి చెప్పాను ఈ వారం రోజులు సాయంత్రం పూట ఎక్కడికీ ప్రోగ్రాంలు పెట్టుకోవద్దని. నేను ఇంటికి రావడం కూడా ఆలస్యమవ్వచ్చని.

నేను ఆఫీసు ముందు జీపు దిగేటప్పటికి ఎనిమిది గంటలయింది.

జీపు దిగుతూనే గమనించాను. అక్కడ ఓ పాతికమంది జనం కర్రలు పట్టుకుని కూర్చొని వున్నారు.

రామానుజం వాళ్ళతో ఏదో మాట్లాడుతున్నాడు.

నన్నుచూస్తూనే నా దగ్గరకు వచ్చాడు.

''రాత్రి పన్నెండు గంటలప్పుడు నాగరాజు మళ్ళా తాగి వాడి మనుష్యులతో వచ్చి, గుడిసె బయట పడుకుని వున్న గౌరిని నోరుమూసి దూరంగా లాక్కుపోయి, వంటిన వున్న గుడ్డలు చింపి నానా హింస పెట్టాడట. అది తేరుకుని కేకలేసేటప్పటికి వాడూ వాడి మనుష్యులు కాలవ ఒడ్డున పడి పరుగులు తీశారట''

నేను తలతిప్పి నలువైపులా చూశాను.

గౌరి ఎక్కడా కనబడలేదు.

నాకు జాలివేసింది. దరిద్రుడు. ఇంకా వాడిని ఆఫీసులో కాలుపెట్టనీయకూడదు. వెళ్ళి గౌరిని ఓదార్చాలనిపించింది. కానీ అక్కడకు వెళితే ఎలాంటి దృశ్యం చూడాలోనని భయపడ్డాను.

మెదలకుండా వెళ్ళి నా కుర్చీలో కూర్చున్నాను గుండె బరువెక్కగా.

నలుపయితేనేం కళగల మొఖం. తల దువ్వుకుని పూలు పెట్టుకుంటే చక్కగా వుంటుంది. మర్యాద మన్నన తెలిసింది. పిచ్చివేషాలు వేయదు.

కావాలనుకున్న ఎక్కువ మంది మనుష్యులు రానేలేదు.

రామానుజంతో అంటే, ''నేను జగన్నాథం గారికి ఫోనుచేసి విషయం చెప్పాను. ఆయన వేరే చోట చేసే పనిని ఆపించి అక్కడి కూలీలను లారీలో ఇక్కడకు ఇంకో గంటలో పంపిస్తానన్నారు. మన పనికేం ఇబ్బంది వుండదు లేండి'' అన్నాడు.

ఆరోజంతా నాకు గౌరి కనబడలేదు. తన గుడిసె లోనుంచి అసలు బయటకే వచ్చి వుండదు. అంత మంది మగవాళ్ళు దాన్ని రోడ్డుమీద పడేసి.. ఊహించలేకపోయాను.. ఎంత చిత్రవధ అనుభవించిందో!

* * *

రెండురోజుల దాకా నాగరాజు కనబడలేదు. అటు గౌరీ ఆఫీసుకు రావటం లేదు. పనులు మామూలుగా జరిగిపోతున్నా నా మనస్సుకెందుకో గౌరి కనబడకపోవడం లోటుగానే అనిపిస్తున్నది.

చేతికి ఎర్రటి గాజులు వేసుకున్నది. నుదుట మామూలుగా పెట్టుకునే ఎర్రటి రూపాయంత బొట్టు ఆ క్షణాల మరింత ఎర్రగా కనబడుతున్నది. నున్నగా దువ్వుకున్న జడలో ఎర్రటి మందారాలు వెలిగిపోతున్నాయి. ఆమె ఆ క్షణాన కణకణలాడే నిప్పుల మీద నిలబడి అపవిత్రమయిన ఆమె శరీరాన్ని ప్రక్షాళనం చేసుకుంటున్నట్లే వున్నది.

ఇక రెండు రోజులకు చీఫ్ ఇంజనీరుగారు వస్తారనగా ఆరోజు ఉదయాన్నే ఆఫీసులో కాలు పెడుతూనే ఆశ్చర్యపోయాను.

అక్కడ శంభు, గౌరి పక్కపక్కన నిలబడి మాట్లాడుకుంటున్నారు.

నన్ను చూస్తూనే వాళ్ళు వంగి నా పాదాలకు నమస్కరిస్తూ ''మమ్మల్ని దీవించండి సారు! రాత్రి రామాలయంలో మేమిద్దరం వివాహం చేసుకున్నాం'' అన్నాడు శంభు.

ఉలిక్కిపడ్డట్లుగా వాళ్ళ వంక చూశాను.

''నిజం సారు'' వాళ్ళిద్దరూ లేచి నిలబడ్డ వెంటనే గౌరి అన్నది చిరునవ్వుతో.

రెండు నిముషాల వరకూ నాకు నోటమాట పెగల్లేదు. శంభుని ఏ మాటలతో మెచ్చుకోవాలో కూడా నాకు అవగతం కాలేదు.

నడిరాత్రి అంతమంది తాగుబోతులు అతి హీనంగా చెరిచిన ఆడపిల్లను ఆత్మీయంగా దగ్గరకు తీసుకొని ధైర్యంగా నలుగురిలో వివాహం చేసుకున్నాడు అంటే- అతడి ఔన్నత్యాన్ని గుర్తించే కొలమానం నా దగ్గర లేదు అనిపించింది.

గౌరి వంక చూశాను. ఆ అమ్మాయి కళ్ళు మెరుస్తున్నాయి. సిగ్గుగా ముసిముసి నవ్వులు నవ్వుతోంది. ఆమె ఎర్రటి చీర కట్టుకున్నది. ఎర్రటి జాకెట్టు తొడుక్కున్నది. చేతికి ఎర్రటి గాజులు వేసుకున్నది. నుదుట మామూలుగా పెట్టుకునే ఎర్రటి రూపాయంత బొట్టు ఆ క్షణాల మరింత ఎర్రగా కనబడుతున్నది. నున్నగా దువ్వుకున్న జడలో ఎర్రటి మందారాలు వెలిగిపోతున్నాయి. ఆమె ఆ క్షణాన కణకణలాడే నిప్పుల మీద నిలబడి అపవిత్రమయిన ఆమె శరీరాన్ని ప్రక్షాళనం చేసుకుంటున్నట్లే వున్నది.

జేబులోనుంచి పర్సు తీశాను. అందులోనుంచి రెండు వందనోట్లు తీసి శంభుకిస్తూ ''ఇద్దరూ ఏమైనా కొనుక్కోండి'' అంటూ అతడి భుజం తట్టి ''చాలా మంచిపని చేశావయ్యా.. చాలా గొప్పమనసుతో గౌరిని ఆదుకున్నావు. ఇది చదువుకున్న వాళ్ళు కూడా చేయలేనంతటి త్యాగం. గుడ్‌లక్.. నీ దగ్గర గౌరి తప్పకుండా సుఖపడుతుంది'' అన్నాను.

శంభు చిన్నగా నవ్వాడు.

''మీరు అనుకుంటున్నంత త్యాగం నేనేం చేయలేదు సార్. నాగరాజు త్రాష్టుడు.. నాదనుకున్న గౌరిని నానాహింసలు పెడుతున్నాడు. నన్ను ఒకటి రెండు సార్లు కొట్టించటానికి కూడా ప్రయత్నించాడు. మీకు తెలియదు సార్! వాడి ఊళ్ళో ఇప్పటికే వాడికో పెళ్ళాం వున్నది. దానికో పిల్లవాడు.. అప్పుడప్పుడు వాళ్ళ దేశం వెళ్ళి ఇక్కడ సంపాదించిందంతా ఇచ్చి వస్తుంటాడు. ఇక్కడున్నంత కాలం గౌరి తనతో వుండాలనేది వాడి కోరిక. డబ్బు ఆశపెట్టాడు.. భయపెట్టాడు.. ఉండి ఉండి నానా యాగీ చేస్తుంటాడు. మొన్నటికి మొన్న ఎన్ని దుర్భాషలాడాడో మీకు తెలుసుగదా.. ఏ ఆడదానికైనా అలాంటి మాటలు వినేదానికంటే ఆత్మహత్య చేసేసుకోవటం మంచిదనిపిస్తుంది.. గౌరీ అలాగే భావించింది. నేనే దాని ఆవేశాన్ని, ఆవేదనను అదుపులో పెట్టి చిన్న నాటకమాడాను.. దాన్ని ఎవ్వరూ రేప్ చేయలేదు. అర్ధరాత్రప్పుడు నేనే దాన్ని బయటకు తీసుకువెళ్ళి దానిచేత ఏడుపులు పెడబొబ్బలు పెట్టించాను.. నాగరాజే నాశనం చేశాడన్నట్లుగా గోల చేయించాను. అదే కావాలని వంటిన గుడ్డలు చింపుకొని, ఒళ్ళంతా రక్కుకున్నది'' అతడు నవ్వుతూ చెబుతున్నాడు. ''వాడిని వదిలించుకోవటానికి మాకు అంతకు మించిన మార్గం మరొకటి కనబడలేదు సార్''

నేను అతడి మాటలు వింటూ అవాక్కై నిలబడిపోయాను.

''మా జనం దాని మాటలు నమ్మి వాడిని చావదన్నేటందుకు కర్రలు తీసుకు రెడీ అయ్యారు. ఈ వార్తను వాడి చెంచాలు వెంటనే వాడికి చేరవేశారు. అంతే.. ఈ ఊరినుండే పారిపోయాడు. వీళ్ళు తంతారని తెలుసు. తరువాత పంచాయితీ పెట్టి వాడిచేతే దానికి మూడుముళ్ళూ వేయించినా వాడు చేయగలిగిందేం లేదు. ఎంత రెండో పెళ్ళాంగానైనా పది మంది కలిసి చెడగొట్టారని అందరూ అనుకుంటున్న ఆడదాన్ని చూస్తూ చూస్తూ పెళ్ళిలా చేసుకుంటాడు సారు వాడు''

వాళ్ళ తెలివి, వాళ్ళ ఆలోచనలు నాకు నమ్మశక్యం కాకుండా వున్నది.

''రేపటినుంచి మీకు లేబర్‌ను నేనే సప్లయి చేస్తాను సార్.. జగన్నాథం గారికి మీరు కాస్త చెప్పి సాయం చేయాలి మాకు!''